క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే డీఎన్నార్ పర్యటన వివరాలు

కైకలూరు: స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని కార్యాలయ సిబ్బంది ఆదివారం చెప్పారు. ఉదయం 8.30 గంటలకు మండవల్లి రైల్వే స్టేషన్ సమీపంలో సీసీ రోడ్డు శంకుస్థాపన, మధ్యాహ్నం 2 గంటలకు కలిదిండి మండలం కొచ్చర్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరవుతారు. కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

వాసవీ క్లబ్ అధ్యక్షురాలిగా అనసూయమ్మ



గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు వాసవీ క్లబ్ నూతన కార్యవర్గ అధ్యక్షురాలిగా కొల్లిపర అనసూయమ్మను ఎన్నుకున్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో అనసూయమ్మతో పాటు కార్యదర్శిగా చిట్టూరి కామేశ్వరి, కోశాధికారిగా కుప్పిరావూరి మల్లేశ్వరి, ఉపాధ్యక్షుడిగా కొత్త కుటుంబరావును నియమిస్తూ ఆ క్లబ్ జిల్లా గవర్నర్ మాజేటి రామచంద్రరావు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పఠనం



పెదపూడి(మొవ్వ): మండలంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పెదముత్తేవిలోని శ్రీ కృష్ణాశ్రమంలో ఆంగ్ల సంవత్సర ప్రారంభమై రోజైన ఆదివారం హనుమంతునికి విశేష పూజలు నిర్వహించారు. ఆశ్రమంలో ఆంజనేయ స్వామి విగ్రహానికి 108 వడమాలలో వేసి ప్రత్యేక పూజలు చేశారు. ముముక్షు జన మహాపీఠాధిపతులు సీతారామ్ గురుదేవుల పర్యవేక్షణలో 108 సార్లు హనుమాన్ చాలీసా పఠనం చేశారు. కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌గా ఉస్మాన్ ఇనయతుల్లా

మండవల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌గా ఉస్మాన్ ఇనయతుల్లా శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. మచిలీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం, పంచాయతీరాజ్ డివిజన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ ఉస్మాన్ ఇనయతుల్లాను ఉన్నతాధికారులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించి నియామకం చేశారు.

కొండలమ్మకు మొక్కుబడుల సమర్పణ

గుడ్లవల్లేరు: శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులను చెల్లించుకునేందుకు ఆలయంలో ఆదివారం క్యూలైనుల్లో అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు. అమ్మవారికి మహిళా భక్తులు పాల పొంగళ్లను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ సురేష్ ఏర్పాట్లు చేశారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా శ్రీరాజబాబు

గుడివాడరూరల్: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా గుడివాడ పట్టణానికి చెందిన గుత్తికొండ శ్రీరాజబాబు నియమితులైనట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామినేని వెంకటకృష్ణ ఆదివారం తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారన్నారు. గత 25 సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న గుత్తికొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, రాష్ట్ర ప్రత్యేక కమిటీ సభ్యుడిగా సేవలు అందించారన్నారు. ఆయన సేవలను గుర్తించిన బీజేపీ రాష్ట్ర అధిష్టానం జిల్లా అధ్యక్షుడిగా గుత్తికొండను ఎంపిక చేసిందన్నారు. వీరి నియామకం పట్ల పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ(గాంధీ), పట్టణ అధ్యక్షుడు అంగడాల సతీష్‌లు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థినికి సైకిల్ అందజేత

తోట్లవల్లూరు: మండలంలోని యాకమూరులో ఉయ్యూరు ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు పేద విద్యార్థినికి సైకిల్ అందజేశారు. గ్రామానికి చెందిన విద్యార్థిని ఆకుల నాగ విజయశ్రీకి ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు సీహెచ్ వాణి క్లబ్ తరఫున సైకిల్‌ను ఆదివారం అందించారు. కార్యక్రమంలో పలువురు క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెన్షన్ల పెంపుతో వెల్లివిరిసిన ఆనందం

- వాడవాడలా లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ
- రూ.2,750 అందజేయడంతో సీఎంకు పెన్షన్‌దారుల కృతజ్ఞతలు



గుడివాడలో వృద్ధురాలికి పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



పామర్రులో లబ్ధిదారునికి పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

గుడివాడరూరల్: పెన్షన్ల పెంపుతో రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసిందని మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పురపాలకశాఖ నిర్వహించిన వైఎస్సార్ సీపీ పెన్షన్ కానుకల సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొడాలి నాని ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు రూ.2750ల పెన్షన్లను అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పండుగ జరుగుతుందని, పెన్షన్లు తొలగిస్తున్నారన్న ప్రచారాన్ని ఎవరూ నమ్మాల్సిన పని లేదన్నారు. పెన్షన్లు తొలగిస్తున్నట్లు విష ప్రచారం చేస్తున్న కొన్ని ఎల్లో మీడియాల్లో వస్తున్న కథనాలు వాస్తవం కాదని, వాటిని ప్రజలు నమ్మాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, పెన్షన్లు పార్టీలతో సంబంధం లేకుండా అందచేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అర్హులైన ప్రతి పేద వాడికి అందజేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు అందుకుంటున్న ప్రతి ఒక్కరూ జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా వాటిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్‌కుమార్, సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రామ్‌ప్రసాద్, చింతల భాస్కరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఠంఛన్‌గా పెన్షన్ పంపిణీ

పామర్రు: ప్రతి నెల 1వ తేదీన ఠంఛన్‌గా పెన్షన్‌ను పంపిణీ చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక 20వ వార్డులోని పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్‌ను ఆదివారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవ్వా తాతలకు ప్రతీ నెల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందజేస్తుండటంతో వారి ఆనందానికి అవధులు లేవని అన్నారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి పెంపుదల చేసిన పెన్షన్ రూ.2,750లను లబ్ధిదారులకు అందజేయటంతో వారు అందరూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

సచివాలయ కన్వీనర్లు స్థానిక వలంటీర్లతో కలిసి ఈ పెన్షన్‌ను అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందజేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, నాయకులు ధనాల కృపావతి, కె.నరసింహారావు పాల్గొన్నారు. జమీగొల్వేపల్లి గ్రామంలో సచివాలయ కన్వీనర్లు పి.మధు, కె.జ్యోతి ఆధ్వర్యంలో పెన్షన్‌లను పంపిణీ చేశామని వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు వల్లభనేని బుల్లిబాబు తెలిపారు. కార్యక్రమంలో వి.నాగేశ్వరరావు, నాయుడమ్మ, కుంపటి శ్రీను, కె గోపాలకృష్ణ, సురేష్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు. అడ్డాడ గ్రామంలో సచివాయల కన్వీనర్‌ల ఆధ్వర్యంలో పెన్షన్‌ను పంపిణీ చేశామని గ్రామ సర్పంచ్ పామర్తి త్రినేత్రి అన్నారు. కార్యక్రమంలో వెంకట్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కన్వీనర్ల పర్యవేక్షణలో..

పెదపూడి(మొవ్వ): మండలంలో సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు ఆదివారం వైఎస్సార్ పెన్షన్ కానుకను పంపిణీ చేశారు. పెంచిన పెన్షన్ నగదుతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. పెదపూడి సచివాలయ పరిధిలో వలంటీర్లు, కన్వీనర్లు కందుల రంగబాబు, తాతా రామదాసు, సోడా బత్తిన పద్మావతిలతో కలిసి 699 మంది పెన్షన్‌దారులకు నగదును అందచేశారు.

సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు

పమిడిముక్కల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలకు అందిస్తున్న పింఛను పెంచటంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసింది. న్యూ ఇయర్ జోష్‌తో వలంటీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆదివారం వేకువజాము నుంచే రూ.2750 నగదును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పంపిన లేఖను ప్రత్యేకంగా కవరులో పొందుపరిచి ఇంటింటికీ వెళ్లి పింఛను సొమ్ము అందించారు. మండలంలోని తాడంకి ఎస్సీ కాలనీలో శనివారం అర్ధరాత్రి 12 గంటలు దాటాక, పెంచిన ఫించను అందజేశారు. సీఎం పంపిన లేఖను చూపుతూ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రెడ్డిపాలెంలో లబ్ధిదారులు పింఛను అందుకుని తమ సంతోషాన్ని తెలియజేశారు. సచివాలయంలో కొత్త పింఛన్లు, పెంచిన పింఛన్లను సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు కూచిపూడి శ్రీలక్ష్మి అందజేశారు. లబ్ధిదారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పింఛను అందజేశారు.

మాటతప్పని నైజం సీఎం జగన్‌కే సొంతం

కైకలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాగ్దానం చేస్తే అది ఖచ్చితంగా నెరవేరుస్తారు అనడానికి పెంచిన పింఛన్లు నిదర్శనమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ముంగర నరసింహారావు అన్నారు. వడ్లకూటితిప్ప గ్రామంలో పెంచిన రూ.2750 పింఛన్లను ఆయన ఆదివారం పంపిణీ చేశారు. ఎటువంటి దళారులు, పైరవీలు లేకుండా ఒకటో తేదీన సూర్యుడు ఉదయించక ముందే ఠంఛన్‌గా పింఛను వలంటీర్లు ద్వారా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పెద్దింట్లమ్మ, వలంటీరు నేపాల ఏలేష్, కొండలరావు పాల్గొన్నారు.

పెంచిన పింఛన్ల పంపిణీ

మండవల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్‌ను ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. రూ.2750 పింఛన్ లబ్ధిదారులకు వలంటీర్లు పంపిణీ చేశారు. కానుకొల్లు గ్రామంలో వలంటీర్ శొంఠి ఆంజనేయులు తెల్లవారుజామున 4 గంటలకే పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



పెదపూడిలో పెన్షన్ పంపిణీ చేస్తున్న సచివాలయ కన్వీనర్, వలంటీర్



వడ్లకూటితిప్పలో పింఛన్లు పంపిణీ చేస్తున్న నరసింహారావు

వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు



ఎమ్మెల్యే నానికి శుభాకాంక్షలు తెలుపుతున్న స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి, నాయకులు



పామర్రులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులను సన్మానిస్తున్న అభిమానులు



ఎంపీపీ పుష్పరాణికి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

గుడివాడరూరల్: గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల వ్యాప్తంగా ఆదివారం నూతన సంవత్సర వేడుకలు వైభవంగా నిర్వహించారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా జీవించాలని మాజీమంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి బొకేలు, పుష్పగుచ్ఛాలు అందచేసి ఎమ్మెల్యే నానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ.. భగవంతుడి ఆశీస్సులతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. గుడివాడ ఆర్డీఓ పి.పద్మావతి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ డిటి సుందరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, వైఎస్సార్ సీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రామ్‌ప్రసాద్, వల్లూరిపల్లి సుధాకర్‌లకు పార్టీ శ్రేణులు సత్కరించారు. కార్యక్రమంలో నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం, జెడ్పీటీసీ తోట దుర్గాకుమారి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, నాయకులు కందుల నాగరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజలందరికీ మంచి జరగాలి

గుడివాడరూరల్: కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీకి మండల పరిషత్ అధికారులు, మండల స్థాయి అధికారులు బొకేలు అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ అనగాని వెంకటరమణ, పలువురు మండలస్థాయి అధికారులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ప్రత్యేక ప్రార్థనలు

గుడివాడరూరల్: ఏసు ప్రభువు చల్లని చూపు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఫాదర్లు గుజ్జల మైఖేల్, లూయిస్‌రాజులు అన్నారు. శనివారం అర్ధరాత్రి నుంచే ఆర్సీఎం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఏలూరురోడ్‌లోని మౌంట్ కార్మెల్ ఆర్సీఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన తెరోజమ్మ ఆర్సీఎం-2 దేవాలయంలో జరిగిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాత్రి 12 గంటల సమయంలో ఫాదర్లు, విశ్వాసులతో కలిసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు ఏలేటి విలియం జోషి, బి.సువర్ణరాజు, సభ్యులు సెబాస్టియన్, ఆంటోని, క్రీస్తురాజులు, వందలాది మంది విశ్వాసులు పాల్గొన్నారు.

అందరూ ఆనందంగా ఉండాలి

పామర్రు: నియోజకవర్గ ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఆయన స్వగృహం వద్ద భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యేను కలిసి పూలమాలలు వేసి, బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీలు దాసరి అశోక్‌కుమార్, గోగం సురేష్, కుండేటి ఇందిర, కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీలు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, కె.స్వరూపరాణి, ఏనుగు వెంకట రమణకుమారి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ రమాదేవి, సర్పంచ్, ఉప సర్పంచ్ కె.కస్తూరి, డి.బాల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు టి.శ్రీనివాసరావు, పి.రత్నకుమారి, నాగమల్లేశ్వరరావు, మహేష్, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, పెయ్యల రాజు, చిన్నం శ్రీను, ధనాల కృపావతి, కూసం పెద వెంకటరెడ్డి, నరసింహారావు, నందిరాజు, వీరంకి అర్జున్, వార్డు మెంబర్లు ఏ శ్రీహరి, కిట్టు, మాజీ ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, ఎంపీటీసీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

తోట్లవల్లూరులో ఘనంగా వేడుకలు

తోట్లవల్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి కేక్ కట్ చేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ రాష్ట్ర డైరెక్టర్ మర్రెడ్డి శిల్పారెడ్డి, మాజీ ఎంపీపీ కళ్లం వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, సర్పంచ్‌లు పీవీ నరసింహాశర్మ, మరీదు వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ ప్రభుదాస్, నడకుదురు రాజేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు..

పెదపూడి(మొవ్వ): మండలంలోని 21 గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకలు ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. పెదపూడి బేతేలు ప్రార్థనా మందిరం ఆవరణలో సహవాస అధ్యక్షులు రెవరెండ్ అప్పికట్ల ఇమ్మానియేలు సారథ్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ దంపతులు ముఖ్యఅతిథులుగా పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పామర్రు సీఐ ఎస్‌వి నారాయణ, కూచిపూడి ఎస్‌ఐ దుర్గాప్రసాదరావు, పాస్టర్లు ఎబినైజర్, సంతోష్ సంఘస్తులు పాల్గొన్నారు.

పండ్లు, రొట్టెలు పంపిణీ

పామర్రు: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పెదపూడి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక వాసవీ వృద్ధ శరణాలయంలో పండ్లు, రొట్టెలు అందజేశారు. సుబ్బారావు, జి.భరతుడు పాల్గొన్నారు.

కైకలూరులో వేడుకలు

కైకలూరు: పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కైకలూరు నియోజకవర్గంలో నూతన సంతవ్సర వేడుకలు ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. కైకలూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)ను ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఏడాది నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో జీవనం సాగించాలని కోరారు. ఎమ్మెల్యే సతీమణి వీరకుమారి, కుమారులు దూలం వినయ్, శ్యామ్, రాష్ట్ర వడ్డీలు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సైదు గాయత్రీ సంతోషి, రాష్ట్ర క్షత్రియ, హౌసింగ్ కార్పొరేషన్ల డైరెక్టర్లు నంబూరి శ్రీదేవి, ఘంటా సంధ్య, ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రామిసెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, జెడ్పీటీసీ కురేళ్ళ బేబీ, బొర్రా సత్యవతి, విజయలక్ష్మీ, ఈడీ వెంకటేశ్వరమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, దేవస్థానాల చైర్మన్లు, పీఏసీఎస్ అధ్యక్షులు, వివిధశాఖల అధికారులు నూతన సంవత్సర వేడుకలో పాల్గొన్నారు. పాట్రిక్ పాల్ ఆధ్వర్యంలో పలువురు పాస్టర్లు ఎమ్మెల్యే డీఎన్నార్ ఎదుట ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బొడ్డు నోబుల్, మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీలో చైర్మన్ దండే పుష్పలత, కైకలూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, కీర్తి వెంకటరామ ప్రసాద్, బొమ్మనబోయిన విజయలక్ష్మి, లావేటి వీర శివాజీ, కలిదిండిలో పోసిన చెంచురామారావుల నివాస గృహాల వద్ద వారికి అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. కైకలూరులో శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘ కార్యాలయంలో న్యూ ఇయర్ కేక్‌ను అధ్యక్షుడు చేబోయిన వీర్రాజు కట్ చేశారు. బుర్ల నరసింహరాజు, భట్రాజు శివాజీ, గురజాల రవి, చేబోయిన వెంకట్, తలారి వెంకటస్వామి, నున్న రాంబాబు పాల్గొన్నారు. నాలుగు మండలాల్లో నూతన సంవత్సర ఏడాదిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.



ఎమ్మెల్యే నానికి బోకే అందజేస్తున్న ఆర్డీఓ పద్మావతి

విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో..

కైకలూరు: ఎమ్మెల్యే డీఎన్నార్ కైకలూరు వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఆదివారం పాల్గొన్నారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ దండే పుష్పలత, సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు తుపాకుల సోమాచారి, నాయకులు శేషగిరిరావు, బసవయ్య, రవిప్రకాష్ పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు

మండవల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో దైవజనులు ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక హోలీఆర్క్‌ఫెలోషిప్ చర్చిలో నిర్వాహకురాలు రాణీ అబ్రహం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



గుడివాడలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఫాదర్లు



తోట్లవల్లూరులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి

ప్రజలు సకల సిరులతో తులతూగాలి



హారిక, రాము దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్ రెహమాన్ మస్తాన్

గుడ్లవల్లేరు: నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలంతా సకల సిరులు, సకల సౌభాగ్యాలతో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక కోరారు. ఆదివారం తన నివాసంలో ఆమెతో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఉప్పాల రాంప్రసాద్, పార్టీ రాష్ట్ర యువజన కార్యదర్శి ఉప్పాల రాము చేతుల మీదుగా న్యూ ఇయర్ కేక్‌ను కట్ చేశారు. హారికకు తహసీల్దార్ తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, డీటీ బి.కనకదుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు కొత్తూరి లక్ష్మీనారాయణ, తాళ్లూరి మాధవ్, అల్లూరి ఆదియ్యనాయుడు, చుక్కల ఉపేంద్ర, ఈడె కృష్ణారావు పుష్పగుచ్ఛాలను అందజేసి, శాలువాలను కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.

క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొడాలి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొడాలి తదితరులు

గుడ్లవల్లేరు: ఆలిండియా ఇంటిగ్రేటెడ్ క్రిష్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు రెవరెండ్ లింగం జాన్‌బెన్నీ ఆధ్వర్యంలో ఇండియా బైబిల్ చర్చి పేరిట నూతన సంవత్సర క్యాలెండర్లను ఆదివారం గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చేతుల మీదుగా ఆయన నివాసంలో ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో క్రీస్తు దీవెనలు అందరికీ ఉండాలని మంత్రి కొడాలి ఆకాంక్షించారు. కార్యక్రమంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, పలువురు దైవ సేవకులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ విజయలక్ష్మి, టీచర్లు

పామర్రు: నూతన సంవత్సరం యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్లను ఆదివారం ఎంఈవో విజయలక్ష్మీ స్థానిక కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. యూటీఎఫ్ సేవలను ఎంఈఓ అభినందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రవీంద్రప్రసాద్, మండల అధ్యక్షుడు పెనుమాల రవి, ప్రధాన కార్యదర్శి శొంఠి అంకరవి, గౌరవ అధ్యక్షుడు ప్రకాశరావు, సభ్యులు ఆకుల బ్రహ్మయ్య, కె.గణేష్, నాయకులు రత్నగిరి, శివకుమార్, నాగరాజు, శీనయ్య, బ్రహ్మం, కేశవ పాల్గొన్నారు.

సాయిబాబాకు వెండి కిరీటం బహూకరణ



పామర్రు: స్థానిక అంకమ్మతల్లి ఆలయంలోని శ్రీసాయిబాబా విగ్రహానికి దాతలు వెండి కిరీటం బహూకరించారని ఆలయ గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు కోటి పాండురంగారావు, వరదా అప్పారావులు తెలిపారు. స్థానిక ఆలయంలో ఆదివారం దాతలు కిరీటాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ విజయవాడకు చెందిన బోర్లే లోకనాథం, శ్రీలక్ష్మీ లత దంపతులు సాయిబాబా విగ్రహానికి 500 గ్రాముల బరువైన రూ.35 వేలు విలువ చేసే వెండి కిరీటాన్ని బహూకరించారన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మేకా పేరయ్య, యు ఉమామహేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.